క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పెనమలూరు: కానూరులో శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ ఆపరేషన్స్ పి.హరి బాబు తెలిపారు. ఆయన శుక్రవారం మాట్లాడుతూ మహదేవపురం సబ్‌స్టేషన్ మరమ్మ తుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తా మన్నారు. మహదేవపురం కాలనీ, పంటకా లువ రోడ్డు, కామయ్యతోపు, బందరు రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. స్థానికులు తమ సిబ్బందితో సహకరించాలని కోరారు.

200 మందికి వైద్య పరీక్షలు

పెనమలూరు: పెదపులిపాక గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 200 మందికి ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు అందజే శారు. లయన్స్‌క్లబ్ తాడిగడప సాయినగర్ ఆధ్వర్యలో ఏర్పాటు చేసి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని డిస్ట్రిక్టు గవర్నర్ లయన్ జీఎస్. గుప్తా ప్రారంభించారు. గ్రామ సర్పంచి గుం టూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా గ్రామంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయటం వలన గ్రామంలో పేదలు ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవటానికి అవకాశం ఏర్పడిందన్నారు. లయన్స్ క్లబ్ ఇటువంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయ టం వలన గ్రామీణా ప్రాంత ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. వైద్య శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ, ఎకో, తదితర వ్యాధులకు వైద్య పరీక్షలు చేసి మందులు ఉచితంగా అం దజేశారు. క్లబ్ అధ్యక్షుడు కె.చక్రధరరావు, కార్యదర్శి యలమంచిలి సురేష్, సభ్యులు కేవీఎస్.చౌదరి, ఎం.సాంబశివరావు, ఆర్.సు బ్బారావు, సభ్యులు పాల్గొన్నారు.

దాడి ఘటనపై కేసు నమోదు

పెనమలూరు: అపార్టుమెంట్‌లో పిల్లల వద్ద తలెత్తిన తగాదా కారణంగా వ్యక్తి పై పలువురు దాడి చేయటంతో పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ టీవీవీ.రా మారావు తెలిపిన వివరాల ప్రకారం.. యనమ లకుదురు పెట్రోల్ బంక్ వద్ద అమీర్‌టవర్స్‌లో వేముల నాగేశ్వరరావు కుటుంబ సభ్యులతో ఉంటున్నాడు. అతను ఏపీ సెక్రటేరియేట్‌లో ఐటీ విభాగంలో కాంట్రాక్టు ఉద్యోగిగా పని చేస్తున్నాడు. కాగా గురువారం అతను ఉం టున్న అపార్టుమెంట్ ఆవరణలో పిల్లలు ఆడు కుంటూ గొడవ పడ్డారు. అదే అపార్టుమెం ట్‌లో ఉంటున్న జ్యోతి కోపంతో నాగేశ్వరరావు పిల్లలను కొట్టింది. దీంతో నాగేశ్వరరావు, అతని కటుంబ సభ్యులకు.. జ్యోతికి వాగ్వాదం జరుతున్న సమయంలో జ్యోతికి మద్దతుగా ముగ్గురు వ్యక్తులు వచ్చి నాగేశ్వరరావుపై విచ క్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడిలో గాయపడిన నాగేశ్వరరావు విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో చికిత్సకై చేరాడు. బాధి తుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

వృద్ధుడి అదృశ్యంపై కేసు

పెనమలూరు: పోరంకి గ్రామంలో వృద్ధుడు అదృశ్యమైన ఘటనపై పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. పెనమలూరు పోలీసుల కథనం ప్రకారం.. పోరంకి సత్యాప్రైడ్ అపార్టు మెంట్‌లో బొమ్మారెడ్డి కార్తీక్‌రెడ్డి కుటుంబ సభ్యులతో ఉంటున్నాడు. అతని తండ్రి బాల కృష్ణారెడ్డి (63) కుమారుడితోనే ఉంటాడు. అతను ఏపీ ఆయిల్ సీడ్స్‌లో మేనేజర్‌గా పని చేసి పదవీ విరమణ చేసిన తరువాత గత 3 సంవత్సరాలుగా కుమారుడి వద్దే ఉంటు న్నాడు. కార్తీక్‌రెడ్డి వసంతనగర్‌లో కొత్తగా ఇల్లు నిర్మాణం చేస్తున్నాడు. కొత్త ఇంటికి సొమ్ము ఎక్కువగా ఖర్చు చేస్తున్నామని బాలకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులతో తగాదాపడి 11వ తేదీ రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి పోయాడు. అతని కోపం వెతికినా తని ఆచూకీ తెలియక పోవటంతో కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీ సులు తెలిపారు.

అక్కచెల్లెమ్మలకు అండగా జగనన్న



పెనమలూరు: అక్కాచెల్లెమ్మలకు అండగా జగ నన్న ఉన్నారని రాష్ట గృహనిర్మాణ శాఖ మం త్రి జోగి రమేష్ సతీమణి జోగి శకుంతలమ్మ అన్నారు. ఆమె శుక్రవారం పోరంకి సాలిపే టలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శకుంతలమ్మ మాట్లాడుతూ జగ నన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు అక్కాచెల్లె మ్మల భవిష్యత్తుకు ఎంతో మేలు చేశాయ న్నారు. అక్కాచెల్లెమ్మలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి వారిని ఇంటి యజమానులుగా మార్చారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నను తిరిగి సీఎంను చేస్తే మహిళల జీవితాలు మరింత బాగుపడతాయన్నారు. మహిళా నేతలు, కార్య కర్తలు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

ఉంగుటూరు: జూదశిబిరంపై ఆత్కూరు పోలీ సులు ఆకస్మికదాడి చేసి ఐదుగురు వ్యక్తులను శుక్రవారం అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తేలప్రోలు శివారు పంటపొ లాల్లో పేకాట నిర్వహిస్తున్నారనే సమాచారంతో ఎస్ఐ పైడిబాబు, సిబ్బంది దాడి చేశారు. ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.5110 స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేశామని తెలిపారు.

బీసీలకు చంద్రబాబు వెన్నుపోటు

మంత్రి జోగి రమేష్ విమర్శ



బోళ్లపాడులో మాట్లాడుతున్న మంత్రి జోగి రమేష్

ఉయ్యూరు: బీసీలకు చంద్రబాబు వెన్నుపోటు పొడిచి మరోసారి తన నిజస్వరూపాన్ని తేటతెల్లం చేశారని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. ఉయ్యూరు మండలంలోని బోళ్ల పాడు, ముదునూరు గ్రామాల్లో శుక్రవారం మం త్రి జోగి రమేష్ విస్తృతంగా పర్యటించారు. ప్రజలతో మమేకమయ్యారు. ఆయా చోట్ల పార్టీ శ్రేణులు, బూత్ కమిటీ ప్రతినిధులు, రైతులతో సమావేశాలు నిర్వహించారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ ఎస్సీ, బీసీ, మైనార్టీలు రాజకీయం గా ఎదగటం ఏ కోశానా ఇష్టం లేని వ్యక్తి చంద్ర బాబు అన్నారు. జిల్లాలో మూడుసార్లు ఎంపిగా పోటీ చేసి రెండు సార్లు గెలిచిన బీసీ వర్గ నేత కొన కళ్ల నారాయణకు సీటు లేకుండా పక్కన పెట్టడం చంద్రబాబు నైజాన్ని బహిర్గతం చేస్తోందన్నారు. కన్నతల్లిలాంటి వైఎస్సార్ సీపీని వీడి చంద్రబాబు పంచన చేరిన బాలశౌరి, పార్థసారథికి ప్రజలు శాశ్వతంగా రాజకీయ సమాధి కట్టేందుకు సిద్ధం గా ఉన్నారన్నారు. పార్టీ మారే క్రమంలో ఎవరైనా సరే రాజీనామాలు చేయటం నైతికత అన్నారు. మహానేత వైఎస్సార్ ఆశీస్సులతో గెలుపొందిన తామంతా పదవుల్లో ఉండగానే 14 నెలల ముం దుగానే రాజీనామాలు చేసి జగనన్నతో పయనం సాగించామన్నారు. ఏ త్యాగం చేయకపోయినా బీసీ వర్గానికి చెందిన వ్యక్తి కాబట్టే పార్థసారథికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాలో సముచిత స్థానం ఇచ్చారన్నారు. జగనన్నను వంచించి కూటమితో చేతులు కలిపిన ఏ ఒక్కరికీ పుట్టగతులు ఉండవ న్నారు. ఎన్టీఆర్, జూనియర్ ఎన్టీఆర్ అభిమా నులు జగనన్న పట్ల విశ్వాసంతో ఉన్నారన్నారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజల మద్దతు నిం డుగా ఉందన్నారు. పార్టీ శ్రేణులు, బూత్ కమిటీ ప్రతినిధులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వం చేసిన మం చి పనులను తీసుకెళ్లి మాయ కూటమి ఉద్దేశాలను ప్రజలకు వివరించి ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు పడేలా బాధ్యతతో పనిచేయాలని కోరారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి..

ముదునూరు గ్రామంలో టీడీపీకి చెందిన 50 మంది కార్యకర్తలు మంత్రి జోగి రమేష్ సమక్షం లో వైఎస్సార్ సీపీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ చీలి కల్పన, వైస్ ఎంపీపీ గంజి వెంకట స్వర్ణకుమారి, పార్టీ మండల అధ్యక్షుడు దాసే రవి, ప్రధాన కార్యదర్శి గారపాటి నాని, ఎంపీ టీసీ తుమ్మూరు గంగారత్నం, సర్పంచ్‌లు తుమ్మూరు సురేష్‌రెడ్డి, పానుగుమాటి బాలస్వామి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నను గెలిపించుకుంటేనే సంక్షేమ పథకాలు

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వంశీమోహన్



నున్నలో ప్రభుత్వ పథకాల బ్రోచర్ అందజేస్తున్న వంశీమోహన్

నున్న(విజయవాడరూరల్): పార్టీలకతీతంగా అర్హత కల్గిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేసిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభు త్వమని గన్నవరం నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నున్న గ్రామం హృదయనగర్ కాలనీ, ఎస్సీ కాలనీల్లో వం శీమోహన్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ లకు చెందిన మహిళలు మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, గన్నవరం నియోజక వర్గం ఎమ్మెల్యేగా మిమ్ములను గెలిపించుకుం టామని వంశీమోహన్‌కు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. తొలుత బోడపాడులో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం వంశీమోహన్ వైఎస్సార్‌సీపీ కార్యా లయాన్ని ప్రారంభించారు. హృదయనగర్ కాల నీలో ప్రతి ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథ కాలను వివరించి, బ్రోచర్లను అందజేశారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యానుగుర్తుకు ఓట్లు వేసి తనను, ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్‌రావును గెల పించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జగనన్నను గెలిపించుకుంటేనే సంక్షేమ పథకాలు అమలు జరుగుతాయని, ప్రతి కుటుం బం ఆనందంతో వుంటుందని వంశీమోహన్ ఓట ర్లకు తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన లోనే అన్ని వర్గాల ప్రజలు ఆనందంతో ఉంటున్నా రని, సంక్షేమం, అభివృద్ధి జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు సమ స్యలను వంశీ దృష్టికి తీసుకెళ్లగా వాటిని ఎన్నికల అనంతరం పరిష్కరిస్తానని తెలియజేశారు. ఈ పర్యటనలో గ్రామ పార్టీ కన్వీనర్ పోలారెడ్డి చం ద్రారెడ్డి, గ్రామ సర్పంచి కాటూరి సరళశ్రీనివాస్, ఉప సర్పంచి కలకోటి బ్రహ్మానందరెడ్డి, ఎంపీపీ చెన్ను ప్రసన్న కుమారి, జెడ్పీటీసీ కె.సువర్ణరాజు, ఎంపీటీసీలు ప్రత్తిపాటి రవీంద్ర, పోలారెడ్డి ప్రసాద్ రెడ్డి, బొంతు సరోజిని, పెండెం గిరిజాకుమారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొమ్మా కోటేశ్వరావు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ యర్కారెడ్డి నాగిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దేవ గిరి ఓంకార్‌రెడ్డి, భీమవరపు శివరామిరెడ్డి, జీతం శ్రీనివాసరావు, బొంతు సాంబిరెడ్డి, పోలారెడ్డి రమే ష్‌రెడ్డి, కాటూరి శ్రీనివాసరావు, అంగజాల హనుమా, జూనుపూడి కృష్ణ, గడ్డం సుధాకర్, కాటూరి నాగరాజు, మండల పార్టీ సెల్ అధ్యక్షుడు తగరం రవీంద్ర, మండల ట్రేడ్ యూనియన్ మం డల చైర్మన్ గుడ్డేటి రాజేష్, పలువురు పార్టీ నాయ కులు, కార్యకర్తలు, గృహసారథులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నేత..

నున్న గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యుడు, టీడీపీ నాయకుడు పెయ్యల రాజా దంపతులు, కోడాలి శేఖర్, వైఎస్సార్ సీపీలో చేరగా వారికి వంశీ మోహన్ పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు.



వైఎస్సార్ సీపీలో చేరిన పెయ్యల రాజా దంపతులు, పక్కన నాయకులు



వైఎస్సార్‌సీపీ లో చేరిన అంబాపురం వైస్ ప్రెసిడెంట్, తదితరులు

టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరిక

అంబాపురం(విజయవాడరూరల్): అంబాపురం గ్రామ ఉప సర్పంచి నందిపాముల శ్యామల, మరో నలుగురు వార్డు సభ్యులు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. గ్రామ పార్టీ కన్వీనర్ నల్లమోతు చంద్రశేఖర్, కో కన్వీనర్ తోడేటి బెంజిమెన్ ఆధ్వ ర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమో హన్ సమక్షంలో శుక్రవారం వైఎస్సార్ సీపీలో చేరారు. ఉప సర్పంచితో పాటు అయిలా విజయ్, వీర్ల నాగమణి, ఇందుర్తి వీరభద్రరావు, తోడేటి కిరణ్ పంచాయతీ పాలక వర్గ సభ్యులు నలుగురు వైఎస్సార్ సీపీలో చేరారు. వీరందరికీ వల్లభనేని వంశీమోహన్ పార్టీ కండువాలు కప్పి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానించారు. అందరూ ఐక్యంగా పార్టీని విజయపథంలో నడిపించాలని కోరారు.

రేషన్ డీలర్‌పై చర్యలకు రంగం సిద్ధం

పెనమలూరు: ఎన్నికల నియమావళికి విరుద్ధంగా రేషన్ డీలర్ టీడీపీకి మద్దతు పలుకుతూ అధికార వాట్సాప్ గ్రూప్‌లో పోస్టింగ్ పెట్టడంతో రేషన్ డీలర్‌పై చర్యలకు అధికారులు రంగం సిద్ధం చేశారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్టు అధికారి కుమార్‌బాబు శుక్రవారం తెలిపిన వివరాల ప్రకా రం.. వణుకూరు గ్రామానికి చెందిన రేషన్ డీలర్ సంగెపు పిచ్చయ్య అధికార వాట్సాప్ గ్రూప్‌లో సభ్యుడిగా ఉంటూ నిబంధనలకు విరుద్ధంగా పోస్టింగ్ పెట్టాడన్నారు. దీనిపై ఫిర్యాదులు అంద టంతో విచారించగా టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పింఛన్ పెంచుతారని పోస్టింగ్ పెట్టి నట్లు నిర్ధారణ అయిందన్నారు. ఈ ఘటనపై నివే దిక రిటర్నింగ్ అధికారికి పంపానన్నారు. కాగా అత్యుత్సాహంతో అధికారులు ఉన్న వాట్సాప్ గ్రూప్‌లో పోస్టింగ్ పెట్టిన రేషన్ డీలర్‌పై చర్యలకు అధికారులు రంగం సిద్ధం చేశారు. అతనిని సస్పెండ్ చేసే అవకాశం ఉంది.

67 మంది వలంటీర్ల రాజీనామా



ఎంపీడీవో కార్యాలయంలో రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు

ఉంగుటూరు: మండలంలో నందమూరు, మధిర పాడు గ్రామాల నుంచి తొమ్మిది మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను మండల పరిషత్ కార్యాలయ ఏవో బసవయ్యకు శుక్రవారం అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిస్వా ర్థంగా అర్హులకు ప్రభుత్వ పథకాలను అందజేసిన వలంటీర్లను కొన్ని రాజకీయ పార్టీలు అవమానక రంగా మాట్లాడి తమ సేవలు నిలుపదల చేశా రన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేసేం దుకు తమ పదవులకు రాజీనామ చేశామని వలం టీర్లు ప్రమోద్, రవీంద్ర, సాయిప్రసన్న, అరుణకు మారి, అశ్వని, కల్పన, సునీత, మౌనిక, వెంకటే శ్వరమ్మ తెలిపారు.

గన్నవరం: మండలంలోని పలు గ్రామాలకు చెందిన 33 మంది వలంటీర్లు శుక్రవారం స్వచ్ఛందంగా రాజీ నామాలు చేశారు. ఈ మేరకు తమ రాజీనామా పత్రా లను స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం, ఆయా గ్రామ సచివాలయాల్లో అధికారులకు వలం టీర్లు అందజేశారు. మండలంలో ఇప్పటి వరకు 60 మంది వలంటీర్లు రాజీనామాలు చేశారు. టీడీపీ, జన సేన, బీజేపీ కూటమి తప్పుడు ఫిర్యాదుతో ఎలక్షన్ కమిషన్ వలంటీర్లను పక్కన పెట్టడంతో మనస్తాపా నికి గురై రాజీనామాలు చేసినట్లు వలంటీర్లు పేర్కొ న్నారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని రెండవ సారి ముఖ్యమంత్రిగా, వల్లభనేని వంశీమోహన్‌ను వరుసగా మూడవ సారి గెలిపించుకునేందుకు తమ వంతు మద్దతుగా నిలుస్తామని పేర్కొన్నారు.

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలం ఆరుగొలను, వేలేరు గ్రామ సచివాలయాలకు చెం దిన 25 మంది వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను మూకుమ్మ డిగా ఎంపీడీవో రత్నకుమారికి సమర్పించారు. సీఎం వైఎస్ జగన్ స్ఫూర్తితో తమ బాధ్యతలను సేవా దృక్పథంలో నిర్వహించటలో ఎంతో తృప్తి పొందుతున్నామని వలంటీర్లు పేర్కొన్నారు. నిస్వా ర్థంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందిస్తున్న వలంటీర్లపై ప్రతిపక్షాలు చేస్తున్న రాద్ధాంతం నేప థ్యంలో రాజీనామా చేసినట్లు చెప్పారు. ప్రస్తుత ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపు కోసం, మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం కట్టేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని రాజీనామా చేసిన వలంటీర్లు చెప్పారు.

అంబేడ్కర్ జయంతి నిర్వహించాలి



మాట్లాడుతున్న గోగులమూడి రాజు

కంకిపాడు: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగులమూడి రాజు పిలుపుని చ్చారు. కంకిపాడులోని సంఘ కార్యాలయం లో శుక్రవారం మాలమహానాడు ముఖ్యకార్య కర్తల సమావేశం నిర్వహించారు. రాజు మాట్లాడుతూ దళిత, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి అంబేడ్కర్ కృషి చేశారన్నారు. మహనీయుడు ఆశయాలను, లక్ష్యాలను అన్ని వర్గాల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. ఈ నెల 14న జయంతిని ఘనంగా నిర్వహిం చాలని కోరారు. సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్రె చిట్టిబాబు, నాయకులు సరి హద్దు ఆంతోని, గోవాడ బెర్నాడ్‌షా, తది తరులు పాల్గొన్నారు.

కేజీ రూ.29 బియ్యం పంపిణీ చేయాలి

కంకిపాడు: రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పం పిణీ చేసేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలని నూర్ బాషా ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట అధ్యక్షుడు షేక్ చిన్నా, రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు షేక్ మాబిని డిమాండ్ చేశారు. ఈడుపుగల్లులోని సంఘం కార్యాల యంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. నాణ్యమైన సన్నబియ్యం రూ. 29 కే సరఫరా చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటన జారీచేసి మూడు నెలలు గడిచిందన్నారు. అయితే పంపిణీ ప్రక్రియ ప్రధాన ప్రాంతాలకే పరిమితం అయ్యిందన్నారు. రేషన్ షాపుల ద్వారా ప్రతి ఒక్కరికీ సన్నబియ్యం చేరేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

పెనమలూరు: త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వ హించాలని పెనమలూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి డి.రాజు అన్నారు. పెనమలూరులో తన కార్యాలయంలో శుక్రవారం ఇతర పోలింగ్ అధికారులు (ఓపీఓ)లకు ఎన్నికలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల సమయంలో జరిగే పోలింగ్‌లో విధి విధానాలకు వివరించారు. పోలింగ్ సమ యంలో అధికారులు అప్రమత్తంగా ఉండి ఎటువంటి లోపాలు లేకుండా పోలింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విధుల నిర్వ హణలో సమస్యలు తెలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. తహ సీల్దార్ ప్రసాద్, తాడిగడప మున్సిపాలిటీ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన..

పెనమలూరు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఓపీఓలకు ఈవీఎంలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలింగ్ సమయంలో ఈవీఎంలు సక్రమంగా పని చేస్తుందీ లేనిదీ ముందుగా తనిఖీ చేయాలన్నారు. ఈవీఎం లు పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసే విధానం, ఓటు వేసిన తరువాత ఈవీఎం ఓటు నమోదు అయిందీ లేనిదీ వివరాలు ఎలా గుర్తించాలో డెమో నిర్వహించారు. ఓపీఓలు ఈవీఎంల పనితీరును పరిశీలించి సందేహాలు నివృత్తి చేసుకున్నారు.

సీఎం రాత్రి బసకు కేసరపల్లిలో ఏర్పాట్లు



కేసరపల్లిలో నైట్ స్టే పాయింట్ కోసం జరుగుతున్న ఏర్పాట్లు

గన్నవరం: రాష్ట ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహ న్‌రెడ్డి బస్సుయాత్ర నేపథ్యంలో ఈ నెల 13వ తేదీన మండలంలోని కేసరపల్లి వద్ద రాత్రి బస చేయనున్నారు. సీఎం పర్యటన నిమిత్తం గ్రామం లోని ఐటీ పార్కు సమీపంలో ప్రైవేట్ స్థలంలో నైట్ స్టే పాయింట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ప్రత్యేక టీమ్ ఇక్కడికి చేరుకుని సీఎం బస నిమిత్తం ప్రత్యేక టెంట్‌లు ఏర్పాటు చేస్తున్నారు. స్టే పాయింట్ చుట్టూ ఎల్ఈడీ లైట్ల వ్యవస్థను, భద్రత ఏర్పాట్లను చేపట్టారు. నైట్ స్టే పాయింట్ వద్ద భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అజ్మీ, అడి షనల్ ఎస్పీ వెంకటేశ్వరరావు, డీఎస్పీ జయసూర్య, సీఐ వరప్రసాద్ పరిశీలించారు. భద్రత ఏర్పాట్లపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు.

నేడు, రేపు వైఎస్ జగన్ బస్సుయాత్ర

విజయవంతం చేయాలని పిలుపు



సమావేశంలో వైఎస్సార్ సీపీ నేతలు

గన్నవరం: ఈ నెల 13, 14 తేదీల్లో నియోజకవర్గం లో జరగనున్న రాష్ట ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మో హన్‌రెడ్డి బస్సు యాత్రను వైఎస్సార్ సీపీ శ్రేణులు, ప్రజలందరూ జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయ కులు పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో పార్టీ నియోజక వర్గ ఎన్నికల సమన్వయకర్త రామిశెట్టి వెంకటేశ్వర రావు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, ఎంపీపీ అనగాని రవి సీఎం బస్సుయాత్ర వివ రాలను వెల్లడించారు. సీఎం బస్సుయాత్ర 13వ తేదీ సాయంత్రం 4 గంటలకు రామవరప్పాడు వద్ద నియోజకవర్గంలో ప్రవేశిస్తుందన్నారు. అనంతరం ప్రసాదంపాడు, ఎనికేపాడు, నిడమానూరు, గూడవల్లి మీదుగా కేసరపల్లి వద్ద నైట్ స్టే పాయిం ట్‌కు చేరుకుంటుందన్నారు. తిరిగి 14వ తేదీ ఉదయం కేసరపల్లి నుంచి బయలుదేరి గన్నవరం, తేలప్రోలు, హనుమాన్‌జంక్షన్, ఆరుగొలను మీదుగా సాయంత్రం గుడివాడ వద్ద మేమంతా సిద్ధం సభ ప్రాంగణానికి బస్సుయాత్ర చేరుకుంటుం దన్నారు. గన్నవరం గాంధీబొమ్మ సెంటర్, హను మాన్‌జంక్షన్ కూడలిలో ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగిస్తారని చెప్పారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్ ఆదేశాల మేరకు సీఎం బస్సుయాత్ర విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సీఎం వైఎస్. జగ న్‌మోహన్‌రెడ్డికి ఘనస్వాగతం పలికేందుకు నియోజ కవర్గ ప్రజలు పెద్ద ఎత్తున్న తరలిరావాలని పిలుపుని చ్చారు. జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి, కోఆప్షన్ సభ్యులు ఎండీ. గౌసాని, క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పోలిమెట్ల జయరాజు, మండల పార్టీ అధ్యక్షులు, కన్వీనర్లు నీలం ప్రవీణ్‌కు మార్, వింత శంకరరెడ్డి, గుడిసే బాలస్వామి, కైలే శివకుమార్, పార్టీ నాయకులు మేచినేని బాబు, సామల ఆంజనేయులు, ఎస్‌కేఎంఎంపీ. కలాం, కుర్రాటి అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల తనిఖీ



పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తున్న సీఐ

పెనమలూరు: పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను శుక్రవారం పెన మలూరు సీఐ టీవీవీ.రామారావు, ఎస్ఐ శేషుకు మార్, సిబ్బంది తనిఖీ చేశారు. సీఐ రామారావు మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆయా కేంద్రాల పరిధిలో ఉన్న రౌడీషీటర్లు, సస్పెక్టు షీటర్లు, ఎన్నికల సమయంలో గొడవలు చేసే వారిని గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఓటర్లను ఆకర్షించటానికి ఉచితంగా బహుమతులు పంచకుండా వారించటా నికి ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తామన్నారు. మద్యం అక్రమంగా రవాణా చేయకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల కోడ్ అమ లులో ఉన్నందున ఆయా రాజకీయ పార్టీల నేతలు, ప్రజలు ఎన్నికల నియమావళిని విధిగా పాటిం చాలని సూచించారు. చట్ట విరుద్ధంగా వ్యవహరించే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదన్నారు.

వైఎస్సార్ సీపీ నేతల విస్తృత ప్రచారం



ఇందిరానగర్‌లో ఎన్నికల ప్రచారంలో నాయకులు

ఉంగుటూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వైఎస్సార్ సీపీ నాయకులు పిలుపునిచ్చారు. పలు గ్రామాల్లో శుక్ర వారం వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటికీ ప్రచారం చేశారు. మచిలీపట్నం పార్ల మెంటు అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, గన్న వరం ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్‌లను అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. తేలప్రోలులో నియోజకవర్గ జేసీఎస్ కన్వీనర్ విం త ఆదినారాయణరెడ్డి, మానికొండలో వైస్ ఎంపీపీ వీరంకి కుసుమ, ఆత్కూరులో మాజీ వైస్ ఎంపీపీ ఆర్నేపల్లి సింహాచలం, ఆశీర్వాదం, పెద్ద అవుట పల్లిలో మాదు సాంబశివరావు, పలగాని జోజి, ప్రసాద్, చంటి, నేతలు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్ రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మళ్లీ పట్టం కట్టేందుకు ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలుకుతున్నారని ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్ నక్కా గాంధీ అన్నారు. బాపులపాడు మండలంలోని పలు గ్రామాల్లో శుక్ర వారం వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజా ప్రతిని ధులు ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. పెరికీడులో ఎంపీపీ యర్రగొర్ల నగేష్, వైస్ ఎంపీపీ పండు రాణి, సర్పంచ్ పల్లపోతు జాన్ ప్రకాష్, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి వెలగపల్లి ప్రదీప్, పార్టీ నాయకులు నక్కా బాబు నేతృత్వం లోనూ, వీరవల్లిలో వైఎస్సార్ సీపీ నేతలు గూడవల్లి రత్నసుధాకర్, కోడెబోయిన బాబి, పీఏసీఎస్ చైర్మన్ అల్లాడి థెరిస్సా నేతృత్వంలో పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కొత్తపల్లిలో చెరుకూరి శ్రీనివాస్, తిప్పనగుంటలో పీఏసీఎస్ చైర్మన్ మూల్పూరు ప్రభుకాంత్ ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. గన్నవరం ఎమ్మెల్యేగా వల్లభనేని వంశీ, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావును గెలుపించుకునేందుకు ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు.

ఇంటర్ గురుకుల విద్యార్థినుల ప్రతిభ



హారిక



జాహ్నవి

గన్నవరం రూరల్: మండలంలోని వీరపనేని గూడెం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో విజయకేతనం ఎగురవేశారు. ప్రిన్సిపాల్ వై.యశోదలక్ష్మి శుక్రవారం వివరాలను తెలియజే శారు. సీనియర్ ఇంటర్ విద్యార్థులు 146 మంది పరీక్షకు హాజరు కాగా 129 మంది ఉత్తీర్ణత సాధిం చారు. సీనియర్ ఎంపీసీ విద్యార్థిని ఎం.జాహ్నవికి వెయ్యి మార్కులకు గాను 966 మార్కులు సాధిం చింది. సీనియర్ బైపీసీ విద్యార్థిని హారిక 975 మార్కులు సాధించింది. ఇంటర్ ప్రథమ సంవత్స రంలో 154 మంది హాజరు కాగా 141 మంది ఉత్తీ ర్ణత సాధించారు. జూనియర్ ఎంపీసీలో బి.అనూష, విజయ నిర్మల 470 మార్కులకు 464 సాధించారు. జూనియర్ బైపీసీలో 440 మార్కులకు 430 మార్కులు కె.అమృత సాధించింది. విద్యార్థులను ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బంది అభినందించారు.

ఉత్తమ ఫలితాలు

గన్నవరం: ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాల్లో గన్నవరం ప్రాంత విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. స్థానిక చైతన్య జూనియర్ కళాశాలకు చెందిన సీనియర్ ఎంపీసీ విద్యార్థి ఏ.దినేష్ వెయ్యి మార్కులకుగాను 967, ఎం. బేబిరామలక్ష్మి 966 సాధించి టాపర్స్‌గా నిలిచారు. బైపీసీలో జీ మధుబాల 966, కే సాయిప్రవల్లిక 964, సీఈసీలో ఏ.భానుతేజస్విని 915 అత్యధిక మార్కులు సాధించినట్లుగా ప్రిన్సిపాల్ గోపాల్‌రెడ్డి తెలిపారు.